ఇంటర్ ఫస్టియర్ పరీక్ష ప్రశాంతం

- 94.44 శాతం విద్యార్థులు హాజరు..
- సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి కమాన్/ ఫర్టిలైజర్‌సిటీ/ధర్మారం/జూలపల్లి/ఓదెల/కాల్వశ్రీరాంపూర్/జ్యోతినగర్/కమాన్‌పూర్/మంథని/ముత్తారం, ఫిబ్రవరి 28 : జిల్లాలో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు 94.44 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులు మొదటి రోజు తెలుగు, ఉర్దూ, అరబిక్, హింది, సంస్కృతం పరీక్షలు రాసినట్లు తెలిపారు. జనరల్, ఒకేషన్ కోర్సుల్లో 5,636 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 5,323 మంది పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. జనరల్ కోర్సులో 4,253, ఒకేషనల్ కోర్సులో 1070 మంది హాజరైనట్లు వివరించారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీలోని ఐదు పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి కల్పన తనిఖీ చేసి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. గోదావరిఖనిలోని పరీక్షా కేంద్రాలను బుధవారం రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాసులు సందర్శించారు. ఆయా చోట్ల పరీక్షా కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు.

పెద్దపల్లి కమాన్: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

ఫర్టిలైజర్‌సిటీ : పరీక్ష సెంటర్ వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న సీపీ

ఓదెల మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా తిరుపతి ఏకగ్రీవం

ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న అధికారి తిరుపతిరావు

ఓదెల, ఫిబ్రవరి 28: ఓదెల మండల పరిషత్ వైస్ ఎంపీపీగా శానగొండ ఎంపీటీసీ జీల తిరుపతి (బీఆర్ఎస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఖాళీగా ఉన్న వైస్ ఎంపీపీ ఎన్నికను జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి తిరుపతిరావు నిర్వహించారు. దీనికి బీఆర్ఎస్ ఎంపీటీసీలు కునారపు రేణుకాదేవి, జీల తిరుపతి, నోముల పద్మావతి, రెడ్డి స్వరూప, ఐరెడ్డి సరోజన, ఆరెల్లి సరోజన, బీజేపీకి చెందిన కారెంగుల శ్రీనివాస్ మాత్రమే హాజరయ్యారు. వైస్ ఎంపీపీ పదవికి ఒక్క జీల తిరుపతి మాత్రమే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి పత్రాన్ని అందజేశారు. ఓదెల ఎంపీటీసీ-1 పల్లె కుమార్‌గౌడ్ వైస్ఎంపీపీగా ఉండేవాడు. అయితే 16-11-2021న అనారోగ్యంతో మృతి చెందడంతో రెండేళ్ల తర్వాత ఎన్నిక నిర్వహించారు. నలుగురు కాంగ్రెస్ ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన తిరుపతిని ఎంపీపీ కునారపు రేణుకాదేవి, జడ్పీటీసీ గంట రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకట రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, ఎంపీటీసీలు శాలువాలతో సన్మానించారు. పొత్కపల్లి, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐలు అశోక్‌రెడ్డి, ఓంకార్‌యాదవ్ బందోబస్తు నిర్వహించారు.

సమ్మక్క జాతర హుండీ లెక్కింపు

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 28: మండలంలోని నీరుకుళ్ల మానేటి రంగనాయక స్వామి ఆలయ ఆవరణలో జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర హుండీ, వివిధ సముదాయాల లెక్కింపును బుధవారం నిర్వహించారు. ఈవో శంకర్, సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ నర్సయ్య ఆధ్వర్యంలో లెక్కించారు. సేవా టికెట్ల ద్వారా రూ.2లక్షల 61 వేల 685, వేలంల ద్వారా రూ.4లక్షలా 88వేలు, హుండీ ఆదాయం రూ.12లక్షలా 64వేల 174 వచ్చాయి. మొత్తం రూ.20లక్షల 13వేల 859 రాగా, మిశ్రమ బంగారం 4 గ్రాంలు, మిశ్రమ వెండి 520 గ్రాంలు వచ్చాయని ఆలయ ఈవో శంకరయ్య తెలిపారు. కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, CHINTA KRANTHIKUMAR, R/o. 7-1-740/2, Mankammathota, Karimnagar, TS, have Changed My Name CHINTHA KRANTHI KUMAR, S/o. Bairaiah.
NT-311641

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సీఐలకు స్థాన చలనం

ఫర్టిలైజర్‌సిటి, ఫిబ్రవరి 28: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రాత్రి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు సీఐలను బదిలీ చేశారు. ఈ మేరకు మల్టీజోన్ ఐజీ రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు. రామగుండం సైబర్‌క్రైం-2లో పనిచేస్తున్న ఎంఎల్ఎం. లింగయ్యను రామగుండం సైబర్‌క్రైం-1కు , రామగుండం ట్రాన్స్‌పోర్స్-2లో ఉన్న ఇంద్రసేనారెడ్డిని గోదావరిఖని వన్‌టౌన్‌కు, గోదావరిఖని 1టౌన్ ప్రమోద్‌రావును రామగుండం ఐటీ కోర్ సీఐగా, గోదావరిఖని-2టౌన్ సీఐ ప్రసాద్‌రావును రామగుండం లిగల్‌సెల్‌కు, రామగుండం ట్రాన్స్‌పోర్స్ -1రాజ్‌కుమార్ గౌడ్ మల్టీజోన్‌కు, రామగుండం ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్, మల్టీజోన్‌కు మంథని సీఐ రాజు ట్రాన్స్‌ఫర్ అయ్యారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మంథని, ఫిబ్రవరి 28: లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంథని సబ్‌జడ్జి భారతి, జూనియర్ సివిల్ జడ్జి గణేశ్ సూచించారు. స్థానిక కోర్టులో మార్చి 9న నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమంపై బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ, కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బు, విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించు కోవాలన్నారు. ఇక్కడ న్యాయవాదులు ఉన్నారు.

ట్రినిటీ విద్యార్థుల ఇన్ఫోసిస్ ఇండస్ట్రియల్ విజిట్

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 28 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ లైన్ నాలెడ్జ్ టాస్క్ వారి సహకారంతో సీఎస్సీ, ఈసీఈ, ఈఈఈ ఫైనలియర్ విద్యార్థులు హైదరాబాద్‌లోని పోచారం ఇన్ఫోసిస్ ఇండస్ట్రియల్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వర్క్ షాప్ ఆన్ డ్రీమ్స్ టూ రియాలిటీ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేశ్, రాజిరెడ్డి, డాక్టర్ కౌసల్య, స్వాతి, కృష్ణయ్య, మధుశేఖర్, సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

ఓదెల, ఫిబ్రవరి 28: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో గతేడాది నూతనంగా నిర్మించి ప్రతిష్ఠించిన వీరభద్రస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం వేద పండితులు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో సదయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు రమేశ్, మల్లేశ్‌గౌడ్, సతీశ్,శ్రీకాంత్, మొగిలి, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు వీరభద్రయ్య, భవానీప్రసాద్,పంచాక్షరి పూజలు నిర్వహించారు.

THE KARIMNAGAR DISTRICT COOPERATIVE CENTRAL BANK LTD., KARIMNAGAR
SIKHWADI, OPP-I-TOWN POLICE STATION, KARIMNAGAR-505001
Email: kdccbpremises@gmail.com, Our website: www.karimnagardccb.org
Contact: 9666408861, 7702700508, 7893645554

SHORT TENDER NOTICE

Office of The Karimnagar District Cooperative Central Bank Ltd., Karimnagar, invites sealed tender from Class-1 Contractors registered with State Government for the construction of Bank buildings in Erstwhile Karimnagar District at the following locations.

Sl.No.	Name of the Work	Location	Estimated Cost (in Lakhs)
1	Construction of Bank Building for Sultanabad Branch	Sultanabad (V), Sultanabad (M), Peddapalli District	83.14
2	Construction of Bank Building for Manthani Branch	Pejerukatta Area Locality , Manthani Municipality(MP), Peddapalli District	78.10
3	Construction of Bank Building for Bejjanki Branch	Bejjanki (V), Bejjanki (M), Siddipet District	65.95
4	Construction of Bank Building for Kamanpur Branch	Kamanpur (V), Kamanpur (M), Peddapalli District	79.13
5	Construction of Bank Building for Mallapur Branch	Mallapur (V), Mallapur (M), Jagityal District	66.12
6	Construction of Bank Building for Mutharam Branch	Mutharam (V), Manthani (M), Peddapalli District	63.88

The Tender document can be obtained from Deputy General Manager (Admin), The Karimnagar District Cooperative Central Bank Ltd., Karimnagar from 10:30AM of Dt:29/02/2024 to 01:00PM of Dt:06/03/2024. Tenders should be submitted before 03:00PM of Dt:06/03/2024.
Date of opening tenders is on Dt:06/03/2024 at 05:00PM

Sd/-
Chief Executive Officer
Date:28/02/2024

నేర నియంత్రణకే 'ఆపరేషన్ గరుడ'

- ఫిర్యాదుదారులతో మర్యాదగా మెదలాలి
- రామగుండం సీపీ శ్రీనివాసులు
- పెద్దపల్లి ఠాణా ఆకస్మిక తనిఖీ

పెద్దపల్లి సీఐ కార్యాలయంలో నేరాలపై అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేస్తున్న సీపీ

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 28: నేరాల నియంత్రణకే పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఆపరేషన్ గరుడను చేపట్టామని రామగుండం సీపీ శ్రీనివాసులు తెలిపారు. ఠాణాలకు వివిధ సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారితో మర్యాదగా మెదలాలని పోలీసు సిబ్బందికి సూచించారు. బుధవారం పెద్దపల్లి ఠాణాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్‌కు వెళ్లి సిబ్బందికి సూచనలిచ్చారు. కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అసాంఘిక శక్తులను అణిచివేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ల ద్వారా రోడ్డు ప్రమాద ఘటనలు ఛేదించడం, బహిరంగ స్థలాల్లో మద్యం తాగుతున్నవారిని గుర్తించడం చేస్తున్నామన్నారు, బ్లూకోల్ట్స్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ఏసీపీ, సీఐ, ఎస్ఐలు బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. 100 డయల్ కాల్‌కు వెంటనే స్పందించి ఘటనాస్థలాలకు వెళ్లాలని సూచించారు. ఇక్కడ గోదావరిఖని ఏసీపీ రమేశ్, పెద్దపల్లి సీఐ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేశ్ ఉన్నారు.

పాలకుర్తి,ఫిబ్రవరి28: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ పోలీస్టేషన్‌ను బుధవారం రాత్రి రామగుండం సీపీ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.

సుల్తానాబాద్ చైర్‌పర్సన్‌గా గాజుల లక్ష్మి

- ఏకగ్రీవంగా ఎన్నిక

లక్ష్మితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఆర్డీవో

సుల్తానాబాద్, ఫిబ్రవరి 28 : సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గాజుల లక్ష్మీరాజమల్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఏర్పడిన సుల్తానాబాద్ మున్సిపాలిటీగా మొదటి చైర్‌పర్సన్‌గా ముత్యం సునీత ఎన్నికకాగా, ఈ నెల 9న సునీతపై అవిశ్వాసం పెట్టి పదవి నుంచి తొలగించారు. అప్పటి నుంచి ఖాళీగా ఉంటున్న చైర్‌పర్సన్ పదవికి ఎన్నిక నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించారు. మొత్తం 15 మంది సభ్యులకు 13వ వార్డు కౌన్సిలర్ సిద్ద కనుకయ్య అనారోగ్యంతో మృతి చెందగా, 5 వ వార్డు కౌన్సిలర్ పారుపెల్లి జ్ఞానేశ్వరిగుణపతి విదేవీ పర్యటనలో ఉన్నారు, పదవి కోల్పోయిన ముత్యం సునీత సమావేశానికి హాజరుకాలేదు. మిగతా 12 సభ్యులు హాజరుకావడంతో కోరం నిండినట్లు ఆర్డీవో ప్రకటించి చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. 11 మంది సభ్యులు ఏకగ్రీవంగా గాజుల లక్ష్మీరాజమల్లు పేరును ప్రకటించి ఎన్నుకున్నారు. దీంతో ఎన్నిక పూర్తయిందని ఆర్డీవో ప్రకటించి, గాజుల లక్ష్మీ చేత ప్రమాణస్వీకారం చేయించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు గాజుల లక్ష్మీరాజమల్లును అభినందించారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, కౌన్సిలర్లు పసెడ్ల మమతసంపత్, నిషాద్‌రఫీక్, కూకట్లగోపి, ఉట్ల వరప్రదీప్, చింతల సునీతరాజు, గొట్టం లక్ష్మీ, అనుమాల అరుణబాపురావు, రెవెల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, దున్నపోతుల రాజయ్య, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా గెలిచిన గాజుల లక్ష్మీ రాజమల్లు బుధవారం చైర్‌పర్సన్‌గా ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

'కోరుకంటి'ని పరామర్శించిన దాసరి


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

గోదావరిఖని, ఫిబ్రవరి 28 : రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తండ్రి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చందర్‌ను పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రేషన్ డీలర్ల సంక్షేమానికి కృషి

- రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి వెంకటేశ్

జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్, నర్సయ్య

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 28: పెద్దపల్లి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు బండారి వెంకటేశ్, కార్యదర్శి మద్దెల నర్సయ్య తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో సీతారామ దేవాలయంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ, రేషన్ డీలర్లకు ఎలాంటి సమస్యలున్నా సంఘం దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు.

కృష్ణవేణిలో వీడ్కోలు హంగామా

రామగిరి మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్ ఫోర్ట్ హైస్కూలు సంయుక్తంగా కల్వచర్లలోని పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. మాజీ సర్పంచ్ పద్మావెంకటరమణారెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.
-రామగిరి, ఫిబ్రవరి 28

పెద్దపల్లి కమాన్: ట్రినిటీలో ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థి

కాల్వశ్రీరాంపూర్: మంగపేటలో విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

సుల్తానాబాద్‌రూరల్: కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు వివరిస్తున్న విద్యార్థిని

జూలపల్లి : మండల కేంద్రంలో సైన్స్ ప్రయోగ నమూనాలకు పరిశీలిస్తున్న తహసీల్దార్ బషీరొద్దీన్

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పెద్దపల్లి కమాన్: గాయత్రీ విద్యానికేతన్‌లో ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న డీఈవో మాధవి

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 28 : సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి ట్రినిటీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారు చేసి వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి-మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి హాజరై ప్రదర్శలను తిలకించి, విద్యార్థులను అభినందించారు. పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థులు వివిధ రకాల ఎగ్జిబిట్స్ తయారు చేసి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. పెద్దపల్లి డీఈవో డీ మాధవి హాజరై ఎగ్జిబిట్స్ పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఇక్కడ ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జూలపల్లి, ఫిబ్రవరి 28 : మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ బషీరొద్దీన్ విద్యార్థుల ప్రయోగాలు పరిశీలించి అభినందించారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 28: మండలంలోని మంగపేట హైస్కూల్‌లో చిత్రలేఖనం, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు 150 రకాల ప్రయోగాలను ప్రదర్శించారు. ఎంపీపీ సంపత్ ఎగ్జిబిట్స్‌ను తిలకించారు. ఇక్కడ హెచ్ఎం ఏ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 28: ఓదెల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు వివిధ రకాల నూతన ఆవిష్కరణలు చేశారు. తహసీల్దార్ యాకన్న సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. కార్యక్రమాల్లో హెచ్ఎం పద్మ, ఎస్ఎంసీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 : పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఇక్కడ హెచ్ఎం మానస, కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు, చిన్నారులు ఉన్నారు.

జ్యోతినగర్, ఫిబ్రవరి 28: ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారు. ఇక్కడ హెచ్ఎం జయరాజు ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 28: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ ఖాజా జాహీర్ అహ్మద్, వైఎస్ ప్రిన్సిపాల్ రాజేశ్, శారద, ఉపాధ్యాలు తదితరులు ఉన్నారు.

ముత్తారం, ఫిబ్రవరి 28: మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో లలిత, ఎంపీవో వేణుమాధవ్ ఉన్నారు.

పాలకుర్తి, ఫిబ్రవరి 28: ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలోని జేమ్స్ మోడల్ స్కూల్‌లో పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ఆకర్షించాయి. ఇక్కడ తహసీల్దార్ జ్యోతి, కరస్పాండెంట్ మహేశ్, హెచ్ఎం స్వప్న ఉన్నారు.

కమాన్‌పూర్, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రమోద్ రావు, ఎస్ఐ చంద్రశేఖర్, కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, ప్రిన్సిపాల్ రాజమణి, ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 28: ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను పరిశీలించారు. ఇక్కడ ఎస్ఓ స్వప్న, అధికారులు, విద్యార్థులు ఉన్నారు.

అక్రమ వెంచర్లపై కొరడా

- హద్దురాళ్ల తొలగింపు....
- అనుమతులు ఇవ్వబోమని హెచ్చరిక బోర్డులు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 28 : పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ శివారులోని సర్వే నంబర్ 1116/1లోని 5 ఎకరాల వ్యవసాయ భూమిని అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయిస్తుండగా పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు పాతారు. రెండు రోజుల క్రితం పాతిన బోర్డులను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడంతో మళ్లీ బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వెంచర్ల నిర్వాహకులు ప్రభుత్వ అనుమతి తీసుకున్నాకనే ప్లాట్లు అమ్మకాలు జరుపాలని లేదంటే ఆ స్థలాల్లో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని కార్యదర్శి చెప్పాడు.

ఇన్‌చార్జి డీఆర్డీవోగా రవీందర్

పెద్దపల్లి, ఫిబ్రవరి28: డిప్యూటీ సీఈవోగా వెయిటింగ్‌లో ఉన్న ఆర్ రవీందర్‌ను పెద్దపల్లి జిల్లా అడిషనల్ డీఆర్‌డీవోగా (ఎన్ఆర్ఈజీఎస్) బదిలీ చేస్తూ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే రవీందర్‌కు ఇన్‌చార్జి డీఆర్‌డీవో నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 28: యువత స్వశక్తితో ఎదగాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆకాంక్షించారు. బుధవారం పెద్దపల్లి పట్టణం అమర్‌నగర్‌లో మహాదేవ్ స్పోర్ట్స్, శాం